మొజాయిక్ (ఆదివారం అనుబంధం)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్ డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

09-10-2025,గురువారం



## విద్యా వ్యవస్థను నం.1 చేయడమే లక్ష్యం

**విజయవాడ,అక్టోబర్09:**ఉపాధ్యాయుల సహకారం కూడా కావాలి: మంత్రి లోకేష్ విజయవాడ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చర్చించుకుని మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్,భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు అంతర్ జిల్లా బదిలీల ఉపాధ్యాయులు,భాషా పండితులతో మంత్రి సమావేశమయ్యారు.టీచర్ల అంతర్ జిల్లా బదిలీలను (మ్యూచువల్,స్పౌజ్) విజయవంతంగా నిర్వహించడంతో పాటు ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న భాషా పండితుల సమస్యను పరిష్కరించడం పట్ల మంత్రి నారా లోకేష్ ను ప్రత్యేకంగా కలిసి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తిచేశాం.వచ్చే నాలుగేళ్ల పాటు ఫలితాలపైనే దృష్టిసారిస్తాం. గత ప్రభుత్వం మాదిరిగా విద్యార్థులను డ్రాప్ బాక్స్ పెట్టి దొంగ లెక్కలు చూపబోం. పారదర్శకంగా వ్యవహరిస్తాం. విద్యాశాఖను ఛాలెంజింగ్ గా తీసుకున్నాం.ఎపిలో విద్యావ్యవస్థను నెం.1గా తీర్చిదిద్దాలనేదే లక్ష్యం.ఇందుకు ఉపాధ్యాయుల సహకారం కావాలి. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించాలి. అభ్యసన ఫలితాల్లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారు. దీనిని అధిగమించేందుకు కృషిచేస్తున్నాం. 150రోజుల్లో డిఎస్సీ ప్రక్రియను విజయ వంతంగా పూర్తిచేశాం.ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించాం. >>2

# ఏపీలో రైతులకు గుడ్ న్యూస్ దీపావళికే అన్నదాత

.ఏపీలో రైతులకు గుడ్ న్యూస్! అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదలకు సిద్ధం

.దీపావళికి ముందు అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల

.పీఎం కిసాన్ యోజనతో పాటు రైతుల ఖాతాల్లో నిధుల జమ

.సుమారు 47 లక్షల మంది రైతులకు లాభం




**విజయవాడ,అక్టోబర్09:**ఆంధ్రప్రదేశ్ రైతులకు దీపావళి పండుగ ముందు పెద్ద శుభవార్త రానుంది. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను ఈ నెలలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం.కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన 21వ విడత నిధులను దీపావళి పండుగకు ముందు రైతుల ఖాతాల్లో జమ చేయాలని భావిస్తోంది.ఈ నేపథ్యంలో,ఏపీ ప్రభుత్వం కూడా అన్నదాత సుఖీభవ పథకం నిధులను అదే సమయంలో విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.దీపావళికి ముందు అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల పీఎం కిసాన్ యోజనతో పాటు రైతుల ఖాతాల్లో నిధుల జమసుమారు 47 లక్షల మంది రైతులకు లాభంఏపీ ప్రభుత్వం ప్రతి అర్హ రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తోంది.ఈ మొత్తం పీఎం కిసాన్ యోజన కింద రూ.2,000, అలాగే రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.5,000గా కలిసి అందుతుంది.గత ఆగస్టులోనే ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ యోజన కింద రూ.7,000 చొప్పున సుమారు 47లక్షల మంది రైతులబ్యాంక్ ఖాతాల్లో జమచేసింది.ఇప్పుడు రెండో విడత కోసంరైతులు ఎదురుచూస్తున్నారు.సమాచారం ప్రకారం,ఈసారికూడా ప్రభుత్వం దీపావళిపండగకు ముందు నిధులను విడుదల చేసి రైతుల ముఖాల్లో వెలుగులు నింపనుంది.

## సీనియర్ల వేధింపుల కారణంతోనే ఆఫీసర్ ఆత్మహత్య



**హర్యానా,అక్టోబర్09:** హర్యానా సీనియర్ ఐపీఎస్ అధికారి వై పురాన్ కుమార్ సూసైడ్ చేసుకున్నారు.తన నివాసంలో గన్‌తో కాల్చుకుని మంగళవారం(అక్టోబర్7)ఆత్మహత్యకు పాల్పడ్డారు.మరణానికి ముందురాసిన 9 పేజీల సూసైడ్ నోట్ ఆయన జేబులో లభ్యమైంది. ఇందులో12 మంది అధికారులు తనను మానసికంగా వేధింపులకు గురి చేసినట్లు ఆరోపించారు.తన ఆస్తి మొత్తం భార్యకు బదిలీ చేస్తున్నట్లు సూసైడ్‌లో ఓ పేజ్‌లో రాశారు.ఈ కేసు హర్యానా రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించింది.ఈ వ్యవహారంలో ఆయన భార్య ఐఎఎస్ అమ్నీత్ పి కుమార్.హర్యానా డీజీపీ రోహ్తక్ ఎస్పీపై చండీగఢ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.తన భర్తపై తప్పుడు అవినీతి కేసు నమోదు హర్యానా డీజీపీ శత్రుజీత్ సింగ్ కపూర్,రోహ్తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియా తన భర్తపై మానసిక వేధింపులు, కుల ఆధారిత వివక్ష,హింసకు పాల్పడ్డారని ఆమెఆరోపించారు. రోహ్తక్‌లో తన భర్తపై తప్పుడు అవినీతి కేసు నమోదు చేసి వేదింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు.ఇది డీజీపీ శత్రుజీత్ కపూర్ ఆదేశాల మేరకు ఉద్దేశపూర్వక కుట్ర అని ఫిర్యాదులో పేర్కొన్నారు.దీని వల్ల తన భర్త తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు.తన భర్త ఎస్సీ/ఎస్టీ వర్గానికి చెందినవాడు కాబట్టి కుల ఆధారిత వివక్షకు గురయ్యాడని,బహిరంగంగా అవమాని ంచారని ఐఎఎస్ అమ్నీత్‌పి కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇక పురాన్ కుమార్ సూసైడ్ నోట్‌లో 7 నుంచి 8 మంది ఐపీఎస్‌లు,ఇద్దరు ఐఎఎస్ అధికారుల పేర్లను పేర్కొన్నారు.కుల ఆధారితవివక్ష,ప్రభుత్వ వసతినిరాకరణ,పనితీరు నివేదికలలో అవకతవకలు,నిరంతర ఒత్తిడి కారణంగా మానసికంగా బాధపడుతున్నానని పురాన్ కుమార్ అందులోపేర్కొన్నారు.హర్యానా అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వై. పురాణ్ కుమార్ ఆత్మహత్య కేసులో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. తన భర్త ఆత్మహత్యకు హర్యానాడీజీపీ శత్రుజిత్ సింగ్ కపూర్,రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాలే కారణమని పురాణ్ కుమార్ భార్య ఆరోపించింది.



## చలో నర్సీపట్నం అంటున్న జగన్

**విజయవాడ,అక్టోబర్09:**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేడు"చలో నర్సీపట్నం కార్యక్రమంలో పాల్గొననున్నారు.రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేట్ రంగానికి అప్పగించే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నిరసన చేపట్టారు.నర్సీపట్నం మెడికల్ కాలేజీ వద్ద భారీ స్థాయిలో ప్రజా సమూహం,వైసీపీ కార్యకర్తలు పాల్గొనే అవకాశం ఉంది.ప్రభుత్వ ఆసుపత్రుల మాదిరిగా ప్రజలందరికీ ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మెడికల్ విద్యను ప్రజారంగంలో ఉంచాలని జగన్‌డిమాండ్ చేస్తున్నారు.జగన్ ఈ నిరసనలో భాగంగా వైద్య విద్యను ప్రైవేట్ వ్యాపారంగా మలచడాన్ని తీవ్రంగా ఖండించనున్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, వైఎస్ రాజశేఖరరెడ్డి కాలంలో ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడే ఉద్దేశంతో"ఆరోగ్య శ్రీ వంటి పథకాలు ప్రవేశపెట్టారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశను వదిలి, వైద్య విద్యను అధిక ఫీజులు వసూలు చేసే సంస్థల చేతుల్లోకి ఇవ్వడం ప్రజా వ్యతిరేక చర్యగా పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో జగన్ నిరసనకు విద్యార్థులు,వైద్యవృత్తి నిపుణులు,సామాజిక సంస్థలు మద్దతు తెలుపుతున్నా యి.నర్సీపట్నం పర్యటనకు పోలీసులు షరతులతో కూడిన అనుమతి ఇచ్చారు.నిరసన ర్యాలీ సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం భారీగా పోలీసులు మోహరించారు.జగన్ ప్రసంగంఅనంతరం ప్రైవేటీకరణ నిర్ణయాన్నివెనక్కి తీసుకోవాలని,పేదల పిల్లలకు మెడికల్ విద్య అందుబాటు లో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనున్నారు. ఈ




కార్యక్రమం ద్వారా వైసీపీ మరోసారి ప్రజా వైద్య విధానంపై తన దృఢమైన వైఖరిని తెలియజేస్తోందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్



**హైదరాబాద్,అక్టోబర్09:**జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికపై నెలలుగా కొనసాగిన ఉత్కంఠకు చివరకు ముగింపు లభించింది.కాంగ్రెస్ హైకమాండ్ స్థానిక యువనేత నవీన్ యాదవ్ పేరును అధికారిక అభ్యర్థిగా ప్రకటించింది.ఈ నిర్ణయం రావడంతో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనంద వాతావరణం నెలకొంది.పార్టీ అంతర్గతంగా ఈ టికెట్ కోసం మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్,మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ వంటి కీలక నేతలు కూడా బలంగా ప్రయత్నించినప్పటికీ,హైకమాండ్ స్థానిక స్థాయిలో ఆధారపడిన, ప్రజలతో బలమైన అనుబంధం ఉన్న నాయకుడినే ముందుకు తేవాలనే ఉద్దేశంతో నవీన్ వైపే మొగ్గుచూపింది.ఈ నిర్ణయం ద్వారా పార్టీ జూబ్లీహిల్స్‌లో బలమైన స్థానిక అభ్యర్థిని రంగంలోకి దింపినట్టయింది.నవీన్ యాదవ్ రాజకీయ ప్రస్థానం పరిశీలిస్తే ఆయనకు సమృద్ధమైన అనుభవం ఉంది.1983లో జన్మించిన ఆయన తండ్రి చిన శ్రీశైలం యాదవ్. 2014లో అభ్యర్థిగా,2018లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఆయనకు అప్పటికే స్థానికంగా మంచి గుర్తింపు లభించింది. ఓటములు ఎదురైనా ఆయన ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ, సామాజిక సేవను ప్రధానంగా తీసుకున్నారు.2023లో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి మాజీ ఎంపీ అజాహరుద్దీన్‌కు మద్దతు ప్రకటించడం,పార్టీ శ్రేణుల్లో విశ్వాసాన్ని పెంపొందించింది.నవ యువ ఫౌండేషన్ ద్వారా ఆయన జూబ్లీహిల్స్ పరిధిలోకుట్టు మిషన్లపంపిణీ,సామూహిక వివాహాలు,జాబ్‌మేళాలు,విద్యార్థులకు >>2

## కలుషిత దగ్గు సిరప్ కేసులో శ్రీసన్ ఫార్మా ఓనర్ అరెస్ట్



**ఛింద్వారా,అక్టోబర్09:** మధ్యప్రదేశ్ ఛింద్వారా జిల్లాలో కలుషితమైన దగ్గుసిరప్ తీసుకుని పదులసంఖ్యలో చిన్నారులుమృతి చెందిన విషాద ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది.ఈ ఘటనలో మరణించిన చిన్నారుల సంఖ్య 20కి చేరింది.దీనికి కారణమైన కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌ను తమిళనాడుకు చెందిన శ్రీసన్ ఫార్మాస్యూటికల్స్ సంస్థ తయారు చేసింది.మధ్యప్రదేశ్ పోలీసులు శ్రీసన్‌ఫార్మా కంపెనీఓనర్‌ని గురువారం ఉదయం అరెస్ట్ చేశారు.శ్రీసన్ ఫార్మా కంపెనీ యజమాని, డైరెక్టర్లు మూడురోజుల నుంచిపరారీలో ఉన్నారు. న్నారులకు ఈ కలుషితమైన సిరప్‌ను సూచించిన డాక్టర్ ప్రవీణ్ సోనిని ఇప్పటికే అరెస్టు చేశారు. దీంతోపాటు,సిరప్ తయారీకి బాధ్యులైన తమిళ నాడులోని కాంచీపురం కేంద్రంగా పనిచేస్తున్న శ్రీసన్ ఫార్మాస్యూటికల్స్ డైరెక్టర్లు, ఇతర బాధ్యులపై కేసు నమోదు చేశారు.కోల్డ్రిఫ్ సిరప్‌లో అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ గ్లైకాల్ అధిక మోతాదులో ఉన్నట్లు పరీక్షల్లో తేలింది.డైఇథైలిన్ గ్లైకాల్ ఉన్నట్లు నిర్ధారణ తమిళనాడు డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టరేట్, అలాగే మధ్యప్రదేశ్ డ్రగ్ టెస్టింగ్ లాబొరేటరీ నిర్వహించిన పరీక్షల్లో కోల్డ్రిఫ్ సిరప్‌లో 46 నుంచి 48 వరకు డైఇథైలిన్ గ్లైకాల్ ఉన్నట్లు నిర్ధారించారు. యాంటీఫ్రీజ్, బ్రేక్ ఫ్లూయిడ్‌లలో ఉపయోగించే ఈ విషపూరిత రసాయనం, >>2

## ముగ్గురు పిల్లలున్నా పోటీకి అర్హులే!

**హైదరాబాద్,అక్టోబర్09:**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది.ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలకు ఈనెల 9న నోటిఫికేషన్ విడుదల కానుంది. అయితే.ముగ్గురు పిల్లలకి నిబంధన మళ్లీ అభ్యర్థులనువెంటాడుతోంది.ఈ నిబంధన నుంచి కొందరికి మినహాయింపులు ఉన్నాయి.అసలు ఈ నిబంధన ఏంటి? ఎవరికి మినహాయింపు? తదితర వివరాలు తెలుసు కుందాం.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది.ఎంపీటీసీ,జడ్పీటీసీ, సర్పంచ్,వార్డు సభ్యుల స్థానా లకు ఎన్నికలు జరగనున్నారు.ముందుగా రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆతర్వాత మూడు విడుతల్లో సర్పంచ్,వార్డుసభ్యుల ఎన్నికలు జరగనున్నా యి.ఈనెల 9 నుంచి నోటిఫికేషన్,నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుండగా.నవంబర్ 11తో ఎన్నికల ప్రక్రియ ముగియ నుంది.కాగా.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఈసారి కూడా ఖముగ్గురు పిల్లల ఖి నిబంధన వెంటాడుతోంది.తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం2018 ప్రకారం.ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ పిల్లలు కలిగి ఉన్న అభ్యర్థులను ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా పరిగణించబడతారు.ఈ నిబంధన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో:ఈ నిబంధన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల తొలగించినప్పటికీ.. తెలంగాణలో మాత్రం యథా తథంగా కొనసాగుతోంది. ఈ నిబంధన కార ణంగా గత ఎన్నికల్లో చాలామంది పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు నిరాశ చెందుతున్నారు. అయితే కొందరికి ఈ ముగ్గురు పిల్లల నిబంధన నుంచి ప్రత్యేక మినహాయింపు ఉంది. అలాంటి వారు ముగ్గురు పిల్లలు ఉన్నా ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు




అర్హులుగానే పరిగణిస్తారు. నిబంధనలు ఇలా ఉన్నాయి 31.5.1995 కంటే ముందు ముగ్గురు పిల్లలున్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. ఈ తేదీ నాటికి ఇద్దరు పిల్లలుండి, తర్వాత మరో సంతానం కలిగితే మాత్రం వారు పోటీకి అనర్హులు. 31.5.1995కు ముందు ఒక సంతానం కలిగిన తర్వాత కాన్పులో కవల పిల్లలు జన్మిస్తే పోటీకి అర్హులు. (ముగ్గురు పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చు) ఇదే తేదీకి ముందు కవలలు జన్మించి తర్వాత కాన్పులో ఒకరు జన్మిస్తే మాత్రం అలాంటి వారు పోటీకి అనర్హులు.ముగ్గురు పిల్లలు ఉన్నా పోటీకి అర్హులు:1.6.1995 తర్వాత మొదటి కాన్పులో ఒకరు,రెండో కాన్పులో కవలలు జన్మిస్తే అలాంటి వారు కూడా పోటీకి అర్హులే.1.6.1995 తర్వాత ఒకే కాన్పులో >>2

## భారత్‌యూకేల మధ్య వాణిజ్య ఒప్పందం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 09:**బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్నారు.ఈ పర్యటన అనేది గతంలో కుదిరిన భారత్‌యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా ఇప్పుడు పర్యటిస్తున్నారు.అయితే కీర్ స్టార్మర్ ముంబైలోని వైఆర్‌ఎఫ్ స్టూడియోను సందర్శించారు. ఈ సందర్భంగా యశ్‌రాజ్ ఫిల్మ్స్‌తో సహా భారతీయ నిర్మాణ సంస్థలు యూకేలోని అన్ని ప్రదేశాలలో సినిమాల్ని చిత్రీకరిస్తాయని వెల్లడించారు.భారత్‌కు స్టార్మర్ రాక వల్ల సినీ ఇండస్ట్రీకి మంచి రోజులు రానున్నాయి.సినీ రంగానికి అభివృద్ధి కీర్ స్టార్మర్ పర్యటన సందర్భంగా యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ 2026 నుంచి తమ మూడు పెద్ద సినిమాలను యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) లోని లొకేషన్లలో చిత్రీకరించనున్నట్లు ప్రకటించింది. ఈ సినిమాల నిర్మాణం ద్వారా యూకే ఆర్థిక వ్యవస్థకు మిలియన్ల కొద్దీ పౌండ్ల పెట్టుబడి లభిస్తుంది. అలాగే యూకేలో 3,000 కంటే ఎక్కువ ఉద్యోగాలు పెరుగుతాయి. దీంతో సినీ రంగానికి అభివృద్ధి జరుగుతుంది.వాణిజ్య విషయాల్లో లాభాలు ఈ పర్యటన వల్ల ఇరు దేశాల మధ్య వాణిజ్యం గణనీయంగా పెరుగుతుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా బ్రిటన్ నుంచి దిగుమతి అయ్యే విస్కీ, కార్లు, వైద్య పరికరాలు వంటి ఉత్పత్తులపై భారతదేశం విధించే పన్నులు తగ్గుతాయి. దీని వలన బ్రిటిష్ కంపెనీలకు భారత మార్కెట్ మరింత అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం ఉన్న సుమారు రూ.4.5 లక్షల కోట్ల (44.1 బిలియన్ యూరోలు) వాణిజ్యాన్ని 2030 నాటికి రెట్టింపు చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే 2028 నాటికి భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారేందుకు ఈ ఒప్పందం ఒక >>2



## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్

>> సాయపథకాలు వంటిసేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో విశ్వసనీయతనుసాధించారు. ఇక అభ్యర్థిత్వ ప్రకటన తర్వాత కాంగ్రెస్ లో అంతర్గత అసంతృప్తిని సద్దుమణిగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. టికెట్ కోసం ఆశించిన నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై, పార్టీ అభ్యర్థి విజయం కోసం అందరూ ఏకమవ్వాలని కోరారు. భవిష్యత్తులో వారికి తగిన గౌరవం, అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో అసంతృప్తి వ్యక్తం చేసిన ఇతర నేతలు పోటీ నుంచి తప్పుకోవడంతో నవీన్ యాదవ్‌కు నిరోధం లేకుండా టికెట్ లభించింది. రాజకీయ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం, యువకుడైన నవీన్ యాదవ్ స్థానిక స్థాయిలో గట్టిపట్టు కలిగి ఉండటంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బలమైన పోటీని ఇవ్వగలదని అంచనా వేస్తున్నారు.

## కలుషిత దగ్గు సిరప్ కేసులో శ్రీసన్ ఫార్మా ఓనర్ అరెస్ట్

>>సేవించిన చిన్నారుల కిడ్నీలు పూర్తిగా దెబ్బతినడానికి కారణమైంది. ఈ విషాదంలో మరణించిన చిన్నారుల సంఖ్య 14కు పైగా పెరిగినట్లు సమాచారం. ఈ ఘటనతో మధ్యప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ సహా పలు రాష్ట్రాలు కోల్డ్రిఫ్ సిరప్ అమ్మకాలను తక్షణమే నిలిపివేసి, స్టాకును సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కూడా దేశవ్యాప్తంగా దగ్గు సిరప్‌ల నాణ్యత, సరైన వినియోగంపై కఠినమైనచర్యలకు ఉపక్రమించింది. గృహ చిట్కాలుదగ్గును తగ్గించుకోవడానికి, గోరువెచ్చని నీరు, తేనె, అల్లం, పసుపు, మిరియాలు వంటివి ఉపయోగించవచ్చు;ఆవిరి పీల్చడం, ధూమపానం వంటి చికాకులను నివారించడం, పుష్కలంగా ద్రవాలు తాగడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం వంటివి చేయాలి. రాత్రిపూట దగ్గు ఎందుకు వస్తుంది?రాత్రి దగ్గు రావడానికి ప్రధాన కారణాలు శరీరంలో శ్లేష్మం పేరుకుపోవడం, అలర్జీలు, యాసిడ్ రిఫ్లక్స్, మరియు పడకగదిలోని గాలి నాణ్యత అని తెలియజేస్తున్నాయి. పడుకున్నప్పుడు శ్వాసనాళాల్లో శ్లేష్మం చేరి దగ్గును ప్రేరేపిస్తుంది, అలాగే దుమ్ము, పుప్పొడి వంటివి దగ్గును తీవ్రతరం చేస్తాయి.

## కలుషిత దగ్గు సిరప్ కేసులో శ్రీసన్ ఫార్మా ఓనర్ అరెస్ట్

>>విద్యార్థులకు బాగా చదువు చెబితే అదే పెద్ద గిఫ్ట్ టీచర్ల అంతర్ జిల్లా బదిలీలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు భాషా పండితులకు పదోన్నతులుకల్పించిన మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపేలా రాష్ట్రవ్యాప్తంగా "థాంక్యూ లోకేష్" కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అందుకు మంత్రి స్పందిస్తూ.. అలాంటి కార్యక్రమాలేవీ వద్దని, విద్యార్థులకు చదువు బాగా చెబితే అదే పెద్ద గిఫ్ట్ అని వారితో చెప్పారు ఏలూరు జిల్లాలో ఎస్జీటీగా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు బి. లక్ష్మీ ప్రసన్న, నా భర్త కడపలో పనిచేస్తున్నారు. ఎవరికి ఆరోగ్యం బాగాలేకపోయిన వందల కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ.. గత ఐదేళ్లుగా మేం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. బదిలీ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా సక్సెస్ కాలేకపోయాం. ఇక బదిలీ కాదు అనే స్థిర నిర్ణయానికి వచ్చాం. ఈ సమయంలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిగారి కలిసి మా సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లాం. ధైర్యంగా ఉండాలని, విద్యాశాఖ మంత్రి కచ్చితంగా అంతర్ జిల్లా బదిలీలు చేస్తారని చెప్పారు. అనుకున్నట్లుగానే అంతర్ జిల్లాల బదిలీలకు సంబంధించి నోటిఫికేషన్ ఇచ్చారు. అంతర్ జిల్లాల బదిలీలు అంటే చాలా ప్రాసెస్ ఉంటుంది. ఎన్నో ఏళ్లు పడుతుంది. ఎప్పటికో అవుతుందిలే అని భావించాం. నిర్దిష్ట సమయంలోనే నోటిఫికేషన్ రావడం, జీవో రావడం జరిగిపోయింది. మేం స్కూల్లో కూడా జాయిన్ అయ్యాం. ఇవాళ చాలా సంతోషంగా ఉంది. మీకు కృతజ్ఞతలు చెప్పుకోవడానికి వచ్చాం. ఈ ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటామని భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఏ.కొండయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరాజు, జనరల్‌సెక్రటరీ బి.హైమారావు, ఫైనాన్షియల్ సెక్రటరీజే.శ్రీనివాస్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అధ్యక్షులు సంపత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్ర పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లలున్నా పోటీకి అర్హులే!

>> ముగ్గురు పిల్లలు జన్మించినా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. 1.6.1995 తర్వాత ముగ్గురు పిల్లలు కలిగిన వారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం లేదు. ఇద్దరు పిల్లలున్న వారు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులు. ముగ్గురు పిల్లలు పుట్టినా నామినేషన్ పరిశీలనకు ముందే వారిలో ఒకరు చనిపోతే జీవించి ఉన్న పిల్లల లెక్కను పరిగణనలోకి తీసుకుని ఆయా అభ్యర్థులను అర్హులుగా పరిగణిస్తారు. నామినేషన్ పరిశీలన రోజుకు అభ్యర్థి ఇద్దరు పిల్లలు కలిగి. మళ్లీ గర్భం దాల్చిన మహిళ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హురాలే. (జీవించి ఉన్న పిల్లలను మాత్రమే పరిగణిస్తారు). ఇలా కొందరికి మాత్రం ప్రత్యేక సందర్భాల్లో ముగ్గురు పిల్లలు ఉన్నా పోటీకి అర్హులుగానే పరిగణిస్తారు.

## భారత్‌యూకేల మధ్య వాణిజ్య ఒప్పందం

>>లాంచ్‌ప్యాడ్‌గా ఉపయోగపడుతుంది. భారతదేశంలో కొత్త పెట్టుబడులు స్టార్మర్ తన వెంట 125 మందికి పైగా ప్రముఖ వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో కూడిన భారీ బృందాన్ని తీసుకువచ్చారు. వీరు భారతదేశంలో కొత్త పెట్టుబడులు పెట్టే మార్గాలను చూస్తారు. పెట్టుబడులు ఎక్కువగారావడంతో పాటుఉద్యోగాలు కూడాపెరుగుతాయి. ఈపర్యటనవల్లవాణిజ్యం, పెట్టుబడులురక్షణ, భద్రత, సాంకేతికత, వాతావరణ మార్పులు, విద్య, ఆరోగ్యం వంటి అంశాలు కూడా అభివృద్ధి చెందుతాయి

## నేడు దక్షిణాఫ్రికాతో భారత్ మ్యాచ్





**విశాఖపట్నం, అక్టోబర్ 09:** స్వదేశంలో జరుగుతున్న మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా అదిరిపోయే ఫామ్‌లో ఉంది. వరుస విజయాలతో దూసుకుపోతున్న భారత మహిళా జట్టు, ఇప్పుడు నిజమైన పరీక్షకు సిద్ధమవుతోంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో శ్రీలంక, పాకిస్థాన్‌లను చిత్తుగా ఓడించి టోర్నీలో దూకుడు చూపిన టీమిండియా, నేడు ప్రత్యర్థి దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఈ హై వోల్టేజ్ పోరుకు విశాఖపట్నంలోని ఏసీఏ–వీడీసీఏ స్టేడియం వేదికగా నిలుస్తోంది. మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుండటంతో అభిమానుల్లో ఇప్పటికే ఉత్సాహం నెలకుంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు ఈసారి టైటిల్ గెలుచుకోవాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోంది. జట్టు బ్యాటింగ్ విభాగం శక్తివంతంగా ఉంది. స్మృతి మందన, షఫాలి వర్మ లాంటి ఓపెనర్లు పవర్ హిట్టింగ్‌తో మంచి స్టార్ట్స్ ఇస్తున్నారు. మధ్యవరుసలో జెమిమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సత్తా చాటుతూ అద్భుతమైన హాఫ్ సెంచరీ నమోదు చేసింది. ఆమె ఫామ్ కొనసాగితే దక్షిణాఫ్రికా పై విజయం సులభం కానుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి గత రెండు మ్యాచుల్లో భారత్ గెలిచినా, బ్యాటింగ్ విభాగంలో కొన్ని ఆందోళనలు ఉన్నాయి. ముఖ్యంగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన వంటి కీలక క్రీడాకారిణులు ఇప్పటివరకు పెద్దగా రాణించలేదు. అయితే, ప్రతీక రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, రిచాఘోష్ వంటి మిగతాబ్యాటర్లు నిలకడగా పరుగులుసాధించడం జట్టుకు ఊరటనిస్తోంది. లమైన బౌలింగ్ లైనప్ ఉన్న దక్షిణాఫ్రికాను ఎదుర్కోవాలంటే స్టార్ బ్యాటర్లు ఫామ్‌లోకి రావడం అత్యంత కీలకం. మరోవైపు భారత బౌలింగ్ విభాగం పటిష్ఠంగా కనిపిస్తోంది. పేసర్ క్రాంతి గౌండ్ అద్భుతమైన ఫామ్‌లోఉండగా, స్పిన్నర్లుదీప్తిశర్మ, స్నేహ్‌రాణా, శ్రీచరణికూడాప్రత్యర్థులనుకట్టడిచేస్తున్నారు. న్యూజిలాండ్‌పై భారీ విజయం విశాఖ పిచ్ స్పిన్‌కు అనుకూలించే అవకాశం ఉండటంతో వీరు ఈ మ్యాచులో కీలక పాత్ర పోషించవచ్చు. ఇక, దక్షిణాఫ్రికా జట్టు తొలి మ్యాచులో ఇంగ్లాండ్‌తో ఓడినా, రెండో మ్యాచులో న్యూజిలాండ్‌పై భారీ విజయం సాధించి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. ఇప్పటివరకు ఈ రెండు జట్ల మధ్య 33 వన్డేలు జరగ్గా, భారత్ 20 విజయాలతో స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. దక్షిణాఫ్రికా 12 సార్లు గెలిచింది. విశేషమేమిటంటే, విశాఖ గడ్డపై భారత మహిళల జట్టుకు తిరుగులేని రికార్డు ఉంది. ఇక్కడ ఆడిన ఐదు వన్డేల్లోనూ టీమిండియా విజయం సాధించడం గమనార్హం. ఈ రికార్డును కొనసాగించి, టోర్నీలో మూడో విజయాన్ని ఖాతాలో వేసుకోవాలని జట్టు ఉవ్విళ్లూరుతోంది.

## స్మార్ట్ పాడ్ తో ఇక సులభంగా ఫోన్‌పే

**న్యూఢిల్లీ, అక్టోబర్ 09:** దేశంలోని చిన్న మరియు మధ్య తరహా వ్యాపారులు డిజిటల్ చెల్లింపులను మరింత సులభంగా చేయడానికి ఫోన్‌పే మరో కొత్త పరిష్కారం తీసుకువచ్చింది. యూపీఐ చెల్లింపులకే పరిమితం కాకుండా కార్డు చెల్లింపులకూ అనుకూలమైన "ఫోన్‌పే స్మార్ట్‌పాడ్" ను ఆవిష్కరించింది. రెండు ఫంక్షన్లను కలిపిన హైబ్రిడ్ పరికరం మొదట వ్యాపారులు యూపీఐ కోసం స్మార్ట్‌స్పీకర్లను వాడుతున్నారు, కానీ కార్డ్ చెల్లింపులు కోసం ప్రత్యేక పీఓఎస్ మెషిన్ లేకపోవడం వ్యాపారానికి అంతరాయం కలిగిస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఫోన్‌పే స్మార్ట్‌పాడ్‌ను రూపొందించింది. ఇది ఒకే పరికరంలో స్మార్ట్‌స్పీకర్ మరియు పాయింట్ ఆఫ్ సేల్ ఫంక్షన్‌లను కలిపి, అన్ని రకాల డిజిటల్ చెల్లింపులను సులభంగా స్వీకరించగలదు. పరికరం పూర్తిగా భారత్‌లో తయారు చేయబడింది, చిన్న వ్యాపారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేయబడింది

## 4 బ్యాంకులు విలీనం తో సేవలు బంద్



**హైదరాబాద్, అక్టోబర్09:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల నాలుగో విడత రూరల్ బ్యాంకుల విలీనం పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రక్రియలో ఒకే దేశంఒకే రీజనల్ రూరల్ బ్యాంక్ పద్ధతిని అనుసరించి, రాష్ట్రాల్లోని వివిధ చిన్న గ్రామీణ బ్యాంకులను ఏకీకృతం చేయడం జరిగింది. ఈ విధానం ద్వారా ప్రతి రాష్ట్రంలో ఒకే ప్రధాన గ్రామీణ బ్యాంక్ ఉంటుందన్న క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ విధానం కింద నాలుగు ప్రధాన గ్రామీణ బ్యాంకులు విలీనం చేయబడ్డాయి. అవి: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్. ఇవన్నీ ఇప్పుడు "ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్"గా విలీనమయ్యాయి. ఈ విలీనం తర్వాత పాత బ్యాంకుల బ్రాంచ్లు, పేర్లు, ఆస్తులు, ఖాతాదారుల వివరాలు ఒక్కచోటా సమీకరించబడ్డాయి. అక్టోబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి.. అక్టోబర్ 13 ఉదయం 10 గంటల వరకు.. మా పూర్వ బ్యాంకుల సేవలు (ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు) తాత్కాలికంగా అందుబాటులో ఉండవు. అని బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇక్కడ బ్యాంక్ బ్రాంచ్‌లతో పాటు. మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఐఎంపీఎస్, ఏటీఎం సేవలు, బ్యాంక్ మిత్రలు కూడా అందుబాటులో ఉండబోవని స్పష్టం చేసింది. ఈ సందర్భంలో కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంది. ఇక్కడ అక్టోబర్ 11 రెండో శనివారం, 12 ఆదివారం బ్యాంకులకు హాలిడే అయినప్పటికీ. ఇక్కడ ఈరోజుల్లోనూ ఆన్‌లైన్ సేవలుపొందలేరు. ఏటీఎం సేవలు అందుబాటులో ఉండవు. అంటే మొత్తంగా 5 రోజుల పాటు పూర్తిగా ఈ గ్రామీణ బ్యాంకుల సేవలు పొందలేరని చెప్పొచ్చు. మరి అక్టోబర్ 13 వ తేదీ తర్వాత ఏం చేయాలో. ఆయా గ్రామీణ బ్యాంకుల కస్టమర్లకు మార్గదర్శకాలు కూడా విడుదల చేసింది. ఈ సందర్భంగా విలువైన తమ ఖాతాదారులకు ఈ సందర్భంలో కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంది బ్యాంకు. ఈ సమయంలో ఆర్థికపర బ్యాంకింగ్ సేవలు, ఆన్‌లైన్ లావాదేవీలకు అంతరాయం కలుగుతున్నందున మీ ఆర్థిక లావాదేవీల్ని తగిన విధంగా ప్రణాళిక రూపొందించుకోవాల్సిందిగా ఖాతాదారులకు అభ్యర్థిస్తున్నట్లు తెలిపింది. అత్యుత్తమ సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు అక్టోబర్ 9 సాయంత్రం 6గంటలలోపు సేవలు వినియోగించుకోవాలని స్పష్టం చేసింది. కస్టమర్లకు అత్యుత్తమ సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. విలీనంతో బ్యాంకులు. కస్టమర్లకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తాయని కేంద్రం భావిస్తోంది.

## మద్యం దుకాణాలకు పెరుగుతున్న దరఖాస్తులు

**హైదరాబాద్, అక్టోబర్09:** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ తెలంగాణలో కొత్త మద్యం షాపులకు పిలిచిన దరఖాస్తుల ఆహ్వానంలో భాగంగా ఈ నెల 7వ తేదీ నాటికి 1581 దర ఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. మద్యం షాపులకు దరఖాస్తులు రోజు రోజు పెరుగుతూ వస్తున్నాయని, గత రెండేళ్ల క్రితం పిలిచిన మద్యం షాపులకు దరఖాస్తులకు కంటే ఈ సారి మద్యం షాపుల కోసం దరఖాస్తులు ఎక్కువ వచ్చే అవకాశాలు ఉన్నాయని ఎక్సైజ్శాఖ అధికారులు అంచనాలు వేస్తున్నారు. విభాగాల వారీగా దరఖాస్తుల వివరాలు తెలంగాణలోని 2620 మద్యం దుకాణాలకు 1581దదఖాస్తులు ఈ నెల 7 వరకు వచ్చాయి. బుధవారం మొత్తంగా దరఖాస్తుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు. ఓపెన్ క్యాటగిరిలో 1834 మద్యం దుకాణాలకు 992 దరఖాస్తులు, గౌడ్లకు కేటాయించిన 393 దుకాణాలకు 223 దరఖాస్తులు ఎస్సీలకు కేటాయించిన 262 మద్యం దుకా ణాలకు 55, ఎస్టీలకు కేటాయించిన 131 షాపులకు 13 2620 మద్యం షాపు లకు 1581 దరఖాస్తులు రాగా చివరి మూడు



రోజులు భారీగా దరఖాస్తులు వచ్చె అవకాశాలు ఉండడంతో తగిన ఏర్పాట్లను చేస్తున్నారు. అబ్కారీ భవన్లో హైదరాబాద్, సికింద్రాబాద్ దరఖాస్తులు వేయడానికి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అనుమానాలను నివృత్తి చేయడానికి హెల్ప్డెస్క్ కూడా ఏర్పాటు చేశారు.

## ప్రపంచంలోనే మొట్టమొదటి ఫుట్‌బాల్ బిలియనీర్‌గా రొనాల్డో



ఫుట్‌బాల్ చరిత్రలో మరో మైలురాయిని నమోదు చేసిన పోర్చుగీస్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో, ఆటతీరు మాత్రమే కాకుండా ఆర్థిక విజయాలతోనూ ప్రపంచాన్నిఆశ్చర్యపరుస్తున్నాడు. ప్రపంచ ఫుట్‌బాల్‌లోనే అత్యధిక ఆదాయం సంపాదించిన ఆటగాడిగా, అలాగే మొట్టమొదటి ఫుట్‌బాల్ బిలియనీర్‌గా రొనాల్డో పేరుచరిత్రలో నిలిచిపోయింది. రాయిటర్స్, బ్లూమ్‌బర్గ్ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థల నివేదికల ప్రకారం, రొనాల్డో నికర ఆస్తి విలువ ప్రస్తుతం సుమారు 1.4 బిలియన్ అమెరికన్ డాలర్లు (భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.11,600కోట్లు) దాటిందని వెల్లడించారు. ఫుట్‌బాల్ ఫీల్డ్ నుంచి ఫైనాన్స్ వరకూ కేవలం ఆటతోనే కాదు, తన బ్రాండ్ విలువతో కూడా రొనాల్డో ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్నాడు. 2002లో స్పోర్టింగ్ లిస్బన్ తరఫున కెరీర్ ఆరంభించిన ఆయన, తరువాత మాంచెస్టర్ యునైటెడ్, రియల్ మాడ్రిడ్, యువెంటస్, ఇప్పుడు అల్ నస్సర్ జట్టులతో ఆడుతూ అనేక రికార్డులు సృష్టించాడు. ఈ ప్రయాణంలో రొనాల్డో 5 బెలన్ డ్ఓర్ అవార్డులు, అనేక లీగ్ టైటిళ్లు, యూరో చాంపియన్‌షిప్‌లు గెలుచుకున్నాడు. వ్యాపారవేత్తగా రొనాల్డో రొనాల్డో కేవలం ఆటగాడే కాదు, ఒక బ్రాండ్ ఐకాన్ కూడా. అనే తన స్వంత బ్రాండ్‌పేరుతో దుస్తులు, పరిమళాలు, షూస్, ఫిట్‌నెస్‌సెంటర్లు, హోటళ్లు, ఇన్వెస్ట్మెంట్‌లు వంటి విభిన్న రంగాల్లో భారీ స్థాయిలో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. సోషల్ మీడియాలో కూడా అతని ప్రభావం విశేషం ఇన్‌స్టాగ్రామ్ లోనే 600 మిలియన్లకు పైగా ఫాలోవర్స్ కలిగిన తొలి వ్యక్తి ఆయనే. ఒక్క స్పాన్సర్డ్ పోస్ట్‌కే ఆయనకు మిలియన్ల రూపాయల ఆదాయం వస్తుంది. గడిచిన రెండు దశాబ్దాలుగా కేవలం ఫుట్‌బాల్ జీతాలు, ప్రచార ఒప్పందాల ద్వారానే ఆయన దాదాపు 550 మిలియన్ డాలర్లు ఆర్జించినట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రఖ్యాత ఫోర్బ్స్ మేగజీన్ 2025 సంవత్సరానికిగాను విడుదల చేసిన అత్యధిక సంపాదన కలిగిన క్రీడాకారుల జాబితాలో కూడా రొనాల్డో అగ్రస్థానంలో నిలవడం విశేషం. ఈ జాబితాలో ఆయన లియోనెల్ మెస్సీ, కైలియన్ ఎంబప్పే వంటి స్టార్ ఆటగాళ్లను వెనక్కి నెట్టారు. డా ప్రపంచంలో కొత్త రికార్డునైకీ, ఆర్మేనీ, కాస్ట్రోల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్లతో ఆయనకు ఉన్న దీర్ఘకాలిక ఒప్పందాలు కూడా ఆదాయానికి స్థిరమైన పునాది వేశాయి. అయితే, కొన్ని నివేదికలు ఆయన ఆస్తి విలువ 800 మిలియన్ డాలర్ల నుంచి 1.45 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని పేర్కొంటున్నాయి. ఏదేమైనప్పటికీ, ఫుట్‌బాల్ చరిత్రలో బిలియనీర్ స్థాయికి చేరిన మొట్టమొదటి ఆటగాడిగా క్రిస్టియానో రొనాల్డో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్నారు. క్రీడాకారుల్లో బిలియనీర్ స్థాయిని చేరిన రొనాల్డోతో పాటు బాస్కెట్‌బాల్ దిగ్గజం లెబ్రాన్ జేమ్స్, గాల్ఫ్ దిగ్గజం టైగర్ వుడ్స్ ఉన్నారు. అయితే, ఫుట్‌బాల్ రంగంలో ఇలాంటి స్థాయికి చేరిన తొలి ఆటగాడిగా రొనాల్డో చరిత్ర సృష్టించాడు. ఇది ఫుట్‌బాల్ ఆర్థిక పరంగా ఎంత విస్తృతంగా ఎదిగిందో కూడా సూచిస్తుంది.

## శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో నిలిచిన ఉత్పత్తి

**హైదరాబాద్, అక్టోబర్09:** శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. విద్యుత్ కేంద్రంలోని నాలుగో యూనిట్లో మరోసారి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో కరెంటుఉత్పత్తినిలిచిపోయింది. పునరుద్ధరించేందుకు కొంతసమయం పడుతుందని జెన్కోఇంజనీర్లుభావిస్తున్నారు. కాగా 2020 ఆగస్టు 20న షార్ట్ సర్క్యూట్తో అగ్నిప్రమాదం సంభవించి నాలుగో యూనిట్ అగ్నిప్రమాదానికి గురికాగా, ఆ దుర్ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. తదుపరి ఢిల్లీకి చెందిన వాయిత్ ఇంజనీరింగ్ కంపెనీ ఈ యూనిట్ మరమ్మతు పనులు చేపట్టింది. 2021 సెప్టెంబరులో పనులు ప్రారంభించి 2023 జూలై నాటికి పూర్తి చేసి జెన్కోకు అప్పగించింది. ఆ నెల 17న నాలుగో యూనిట్ను ప్రారంభించి గ్రిడ్కు అనుసంధానం చేశారు. అయితే మళ్లీ 2023 ఆగస్టు 17న స్టేటార్ వైండింగ్ బార్స్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మరోసారి మంటలు చెలరేగి యూనిట్ కాలిపోయింది. గత సంవ త్సరం మరోసారి మరమ్మతు పనులు ప్రారంభించారు. ఇందుకు చైనా నుంచి స్టేటార్ బార్స్ ను రప్పించి బిగించారు. ఏడాది పాటు మరమ్మతు పనులు కొనసాగగా, ఈ నెల 2న విజయదశమి రోజున రాత్రి పూజలు నిర్వహించి ప్రారంభిం చారు. పది గంటలు తిరగకుండానే సాంకేతిక సమస్యలతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది.



స్టేటార్ మొరాయించడంతో సమస్య మొదటికొ చ్చిందని ఇంజనీర్లు అంటున్నారు. సాంకేతిక సమ స్యలు, ప్రమాదాలను ముందుగా గుర్తించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సెన్సార్లు కూడా పనిచే యడంలేదని తెలుస్తోంది. తరచూ సాంకేతిక సమస్యలతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడం, అందుకు గల కారణాలు, లోపాలు, వాటిని అధిగ మించాల్సిన చర్యలు తదితర వాటిపై తదుపరి కార్యాచరణపై మూడు రోజుల్లో నివేదిక ఇవ్వ నున్నట్లు తెలియవచ్చింది.

## ఆటుపోట్లు మధ్య 22 ఏళ్లు పూర్తి చేసుకున్న "నయనతార"

**టాలీవుడ్, అక్టోబర్09:** సినీ రంగంలో అడుగుపెట్టి రెండు దశాబ్దాలకుపైగా తన సత్తా చాటుకుంటూ, దక్షిణాది సినీ పరిశ్రమలో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న లేడీ సూపర్‌స్టార్ నయనతార. ఆమె నటనా ప్రస్థానం నేటితో, 22సంవత్సరాలు పూర్తిచేసుకుంది. ఈసందర్భాన్ని గుర్తుచేసుకుంటూ నయనతార తన సోషల్ మీడియా ఖాతాలో ఒక భావోద్వేగపూరితమైన పోస్ట్ షేర్ చేసింది. ఆ పోస్ట్‌లో ఆమె తన సినీ జీవితంలో ఎదురైన కష్టాలు, సాధించిన విజయాలు, అభిమానుల ప్రేమ గురించి హృదయపూర్వకంగా ప్రస్తావించింది. సినిమాలే నా ప్రపంచం అవుతాయని ఎప్పుడూ ఊహించలేదు. తెలియకుండానే ఇండస్ట్రీలోకి వచ్చాను. కానీ ప్రతిషాట్, ప్రతి ఫ్రేమ్, ప్రతి నిశ్శబ్దం నన్ను మార్చేశాయి. ధైర్యాన్ని ఇచ్చాయి. నన్ను నేను గా మార్చాయి. ఈ ప్రయాణంలో నాతో ఉన్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అంటూ నయన్ చాలా ఎమోషనల్‌గా రాసుకొచ్చింది. తెలుగులో చంద్రముఖి సినిమాతో పరిచయమైననయనతార, అతి తక్కువ కాలంలోనే అగ్రకథానాయికగా ఎదిగారు. బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. గతేడాది షారుక్ ఖాన్ సరసన జవాన్ సినిమాతో



బాలీవుడ్‌లోనూ భారీ విజయాన్ని అందుకుని తన మార్కెట్‌ను పాన్ ఇండియా స్థాయికి విస్తరించుకున్నారు. ఈ పోస్టు సోషల్ మీడియాలో భారీగా వైరల్ అవుతోంది. అభిమానులే కాకుండా, సినీ సెలబ్రిటీలు కూడా ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు. ప్రస్తుతం నయనతార మెగాస్టార్ చిరంజీవి సరసన ఒక సినిమాలో నటిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి "మన శంకర వరప్రసాద్ గారు" అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ ఫ్యామిలీ, కామెడీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతికి విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన మీసాల పిల్లా పాట సోషల్ మీడియాలో, రీల్స్ లో ట్రెండింగ్‌లో ఉండటం విశేషం.

## రైల్వే ఆదాయం అదుర్స్



**గుంతకల్లురైల్వే, అక్టోబర్09:** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత 202526 ఆర్థిక సంవత్సరం, తొలి అర్ధసంవత్సరం ఏప్రిల్ సెప్టెంబర్ మధ్యకాలంలో రూ.9,606.24 కోట్లుఆర్జించింది. ఇందుకు సంబంధించి డివిజన్ల వారీగా ఆర్జించిన స్థూల ఆదాయం వివరాలు ఇలాఉన్నాయి. సరుకు రవాణా విభాగంలో: సికింద్రాబాద్ డివిజన్లో 39.576 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.3732.47కోట్ల మేర ఆదాయం లభించగా, విజయవాడ డివిజన్లో 21.621 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా రూ.2114.62 కోట్లు, గుంతకల్లు డివిజన్లో 7.374 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా. 418.13 కోట్లు, గుంటూరు డివిజన్లో 1.662 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా రూ.173.41 కోట్లు, హైదరాబాద్ డివిజన్లో 0.668 సరుకు రవాణా ద్వారా రూ.116.73 కోట్లు, నాందేడ్ డివిజన్లో 0.242 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా రూ.54.46 కోట్ల చొప్పున మొత్తం 71.142 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా రూ.6609.82 కోట్ల రూపాయల ఆదాయాన్ని దక్షిణ మధ్య రైల్వే ఆర్జించింది. ప్రయాణికుల విభాగంలో రూ.2996.42 కోట్ల ఆదాయం ప్రయాణికులవిభాగంలో: సికింద్రాబాద్ డివిజన్లో అత్యధికంగా40.99 మిలియన్ల ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.1,058.42 కోట్ల ఆదాయం లభించగా, విజయవాడ డివిజన్లో 36.84 మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.734.92కోట్లు, గుంతకల్లు డివిజన్లో 22.18మిలియన్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.534.65 కోట్లు, నాందేడ్ డివిజన్లో 18.15 మిలియన్ల ప్రయాణికుల ద్వారా రూ.272.43 కోట్లు, హైదరాబాద్ డివిజన్లో14.39 మిలియన్ల ప్రయాణికుల ద్వారా రూ.267.21 కోట్లు, గుంటూరు డివిజన్లో9.85 మిలియన్ల ప్రయాణికుల ద్వారా రూ.128.80 కోట్లఆదాయం దక్షిణమధ్య రైల్వేజోన్‌ఆర్జించింది. సరుకు రవాణా విభాగంలో రూ.6609.82 కోట్లు, ప్రయాణికుల విభాగంలోరూ.2,996.42 కోట్లువెరసి మొత్తంగాప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి అర్థ సంవత్సరంలో రూ.9606.24 కోట్ల రూపాయల ఆదాయాన్ని దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆర్జించింది.

